www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 28 నవంబర్ 2023

5

ఏలూరు



పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు

ఆటో డ్రైవర్లకు ఎస్‌పి హెచ్చరిక

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

పరిమితికి మించి ఆటోలలో విద్యార్థులను తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి హెచ్చరించారు. నగరంలోని పోలీసు కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులతో రవాణా శాఖ సౌజన్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులను వారి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆటో డ్రైవర్లపైన ఉందని స్పష్టం చేశారు. ఒకటో పట్టణ, మూడో పట్టణ పరిధిలో ఒకవైపు మార్కెట్, మరోవైపు విద్యాసంస్థలు ఉన్నప్పటికీ ఆటో డ్రైవర్లు రోడ్లపైనే ఆటోలను నిలుపుదల చేయడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ప్రాంతీయ రవాణా అధికారి శ్రీహరి పాల్గొన్నారు.

కొల్లేరుపై కుయుక్తులు..!

- ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోకి 89 గ్రామాలు
- ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించకుండానే నివేదికలు
- తూతూమంత్రంగా మండల కేంద్రాల్లో సభలతో సరి
- 26 నిబంధనలపై ప్రజలకు స్పష్టత ఇవ్వని దుస్థితి
- జోన్ ఏర్పాటైతే కొల్లేరు చుట్టుపక్కల ప్రాంతాలకు పెనుదెబ్బ
- 30న రౌండ్‌టేబుల్ సమావేశం, ఆందోళనలకు జనం సమాయత్తం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కొల్లేరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుయుక్తులు పన్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామన్న హామీని తుంగలోకి తొక్కి ఎకో సెన్సిటివ్ జోన్‌ను తెరపైకి తెచ్చాయి. ఈ జోన్ ఏర్పాటైతే ఐదో కాంటూరుకుపైన ఉన్న 89 గ్రామాలు అభయారణ్యం పరిధిలోకి వెళ్లిపోనున్నాయి. అదే జరిగితే ఆయా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా దెబ్బతిని అక్కడి ప్రజల జీవనం దుర్భరంగా మారనుంది. ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుపై కొల్లేరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జోన్ ఏర్పాటుపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రెండు రోజులపాటు ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అధికారులు హడావుడి చేశారు. ఎకోసెన్సిటివ్ జోన్ పరిధిలోకి నిడమర్రు, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, పెదపాడు, కైకలూరు, మండవల్లి, ఆకివీడు మండలాల పరిధిలో 89 గ్రామాలు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం ఈ గ్రామాలన్నింటిలోనూ గ్రామసభలు నిర్వహించి సెన్సిటివ్ జోన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రాల్లో మాత్రం రెండు రోజులు గ్రామసభలు నిర్వహించి మమ అనిపించారు. ఆ సభలకు కూడా పెద్దగా జనం లేకుండా ముగించేశారనే విమర్శలున్నాయి. పలు గ్రామాల్లో కొంతమంది జనంతో ఫొటోలు దిగి అదే ప్రజాభిప్రాయ సేకరణ కింద పంపినట్లు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఎకోసెన్సిటివ్ జోన్‌పై కుయుక్తులు పన్నినట్లు తెలుస్తోంది. మూడో కాంటూరు కుదింపు హామీ మరిచి, ఐదోకాంటూరుకుపైన పది కిలోమీటర్ల మేర ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టడంపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

ఆందోళనకు జనం సమాయత్తం

కొల్లేరు ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటైతే 26 నిబంధనలు అమలు కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. సెన్సిటివ్ జోన్ పరిధిలోకి వచ్చే 89 గ్రామాల్లో రోడ్లు వెడల్పు చేయడం నిలిచిపోతుంది. పరిశ్రమలు ఏర్పాటు చేయకూడదు. తాగునీటి బోర్లు వేయకూడదు. మట్టి తవ్వకాలపై నిషేధం వంటి పలు నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ నిబంధనల గురించి అక్కడి ప్రజలకు అధికారులు ఏమాత్రమూ అవగాహన కల్పించలేదు. ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటైతే ఎటువంటి మార్పులు ఉంటాయో కూడా అక్కడి ప్రజలకు తెలియనివ్వకుండా ముందుకు సాగుతున్నారు. దీంతో ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటును అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలకు సైతం జనం సమాయత్తమవుతున్నారు. ఈ నెల 30న ఏలూరులో ఎకోసెన్సిటివ్ జోన్‌పై సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరగనుంది. సెన్సిటివ్ జోన్ పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా దీన్ని వ్యతిరేకిస్తూ పంచాయతీల్లో తీర్మానాలు చేయాలన్న ఆలోచనలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తీవ్రంగా ప్రతిఘటించేందుకు పార్టీలకు అతీతంగా ప్రజలు సైతం రంగంలోకి దిగే పరిస్థితి కన్పిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు కొల్లేరు ఎకోసెన్సిటివ్ జోన్ ఆలోచనను విరమించుకుంటే మంచిదని, లేకపోతే పోరాటం తప్పదని అక్కడి ప్రజలు హెచ్చరిస్తున్నారు.

46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు: ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రజాశక్తి - పెదపాడు

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇంతవరకు రూ.వంద కోట్ల విలువైన 46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి చెప్పారు. వట్లూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించి ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు దళారుల బారిన పడకుండా జిల్లాలోని 267 రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. రబీలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికిగాను, ఇంతవరకు 46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 6210 మంది రైతుల నుండి కొనుగోలు

చేశామని, ఇంతవరకు రూ.3.50 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, రూ.59.04 కోట్లు బ్యాంకుల వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందని తెలిపారు. అత్యధికంగా ఉంగుటూరు మండలంలో 27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరణ నిమిత్తం 28 లక్షల 1512 గోనె సంచులను ఆర్‌బికె కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. 1638 వాహనాలను ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనం లోడ్ అయిన 24 గంటల్లో రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ చేయాల్సి ఉంటుందని, వీటిని కస్టోడియన్ అధికారులు పర్యవేక్షిస్తారని వివరించారు. ఈ సందర్భంగా తేమ కొలిచే యంత్రం, వేయింగ్ మెషిన్లను ఇన్‌ఛార్జి కలెక్టర్ పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి రత్నకుమారి, జిల్లా రైస్‌మిల్లర్ల అధ్యక్షులు ఆళ్ల సతీష్‌చౌదరి పాల్గొన్నారు.

అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

'స్పందన'లో అందిన అర్జీలు 228 - ఇన్‌ఛార్జి కలెక్టర్ లావణ్యవేణి

ప్రజాశక్తి - ఏలూరు

వినతులు స్వీకరిస్తున్న లావణ్యవేణి

జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరస్థాయిలో సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ బి.లావణ్యవేణి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకుచెబుదాం స్పందన కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జెడ్‌పి సిఇఒ కెవిఎస్‌ఆర్.సుబ్బారావు, ఏలూరు ఆర్‌డిఒ ఎన్‌ఎస్‌కె.ఖాజావలి, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను సావధానంగా విని అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆయాశాఖల అధికారులను లావణ్యవేణి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు, పేదలందరికి ఇళ్ళ పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, భూవివాదాలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 228 అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణ షెడ్యూల్‌ను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేసి 18 సంవత్సరాల వయస్సు నిండిన విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. దీనికి విద్యాశాఖధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లింగపాలెం మండలం రంగాపురం, ఆసన్నగూడెం, నరసన్నపాలెం, పెదవేగి మండలం వేగివాడ, మొండూరు గ్రామాలకు చెందిన వి.వెంకటేశ్వర్లు, ఎం.అప్పారావు, కె.వెంకటేశ్వరరావు, ఇ.పద్మజ, ఎం.భాగ్యలక్ష్మి, ముసునూరి ప్రకాశరావు తదితర పాడి రైతులు అర్జీనిస్తూ గుంటూరు జిల్లాకు చెందిన సంగం డెయిరీకి పాలుపోస్తున్నామన్నారు. తమకు బోనస్ 14 శాతం ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసగించి ఆర్థికంగా నష్టం కల్గిస్తున్నారన్నారు. తామంతా వడ్లమూడిలోని సంగం డెయిరీకి వెళ్లి బోనస్ గురించి అడగ్గా అక్కడి సిబ్బంది తమపై దౌర్జన్యం చేశారని, దాంతో వారిపై చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనిపై తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌ను లావణ్యవేణి ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడుదాం.. ఆంధ్రా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించే 'ఆడుదాం.. ఆంధ్రా' టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి సంబంధిత అధికారులను ఆదేశించారు. గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఆడుదాం.. ఆంధ్రా లోగో, మస్కట్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లావణ్యవేణి మాట్లాడుతూ 15 ఏళ్ల పైబడిన అన్ని వయస్సుల గల వారిని క్రీడల్లో భాగస్వాములను చేయనున్నారు. పురుషులు, మహిళల కోసం ఐదు విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తారు. బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తోపాటు అన్ని స్థాయిల్లో మూడు అదనపు గేమ్‌లను కవర్ చేస్తుందన్నారు. 3కె మారథాన్, యోగా, టెన్నికాయిట్, ఈ ప్రాంతంలోని ప్రసిద్ధ సంప్రదాయ ఆటలను గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహిస్తారన్నారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో నివాసం ఉండాలన్నారు. వారి ఆధార్ కార్డ్ లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో పోటీలకు నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలో డిసెంబర్ 15 నుండి క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 3న విశాఖ పట్నంలో రాష్ట్రస్థాయి సంబరాలతో ముగుస్తుందన్నారు. ఈ క్రీడోత్సవాల నిర్వహణకు సంబంధిత ఎంపిడిఒలు, పంచాయితీ కార్యదర్శులు, ఎంఇఒలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడా పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్‌ఒను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జెడ్‌పి సిఇఒ కెవిఎస్‌ఎస్.సుబ్బారావు, ఆర్‌డిఒ ఎన్‌ఎస్‌కె.ఖాజావలీ, సెట్‌వెల్ సిఇఒ ఎమ్‌డి.మెహర్రాజ్, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, క్రీడాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

పెదపాడు: ఆడుదాం.. ఆంధ్రా క్రీడోత్సవాల్లో పాల్గొనే ఔత్సాహికులు తమ పేర్లను ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. పెదపాడు మండలం వట్లూరు పంచాయతీలో సోమవారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్యవేణి మాట్లాడుతూ ఆడుదాం..ఆంధ్రా క్రీడాపోటీలకు సోమవారం నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 27 నుండి డిసెంబరు 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వట్లూరు సర్పంచి రత్నకుమారి, సెట్‌వెల్ సిఇఒ ఎమ్‌డి.మెహర్రాజ్, క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఆళ్ల సతీష్‌చౌదరి పాల్గొన్నారు.

సచివాలయ భవనాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

సచివాలయాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలో నిర్మాణ దశలో ఉన్న సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌డిఒ కె.అద్దయ్య అధికారులను ఆదేశించారు. నూతనంగా విధులు చేపట్టాక మొట్టమొదటి సారి జీలుగుమిల్లిని సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని తాటియాకులగూడెం పంచాయతీలో నిర్మాణ దశలో సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను, హెల్త్ క్లినిక్‌లను పరిశీలించి మాట్లాడుతూ నిర్మాణాలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లను తొలగించి వారి స్థానంలో కొత్త కాంట్రాక్టర్లను నియమించి, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ కృష్ణప్రసాద్‌ను ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో సమావేశం నిర్వహించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని బిఎల్‌ఒలకు సూచించారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించి ఓటు నమోదు ప్రక్రియ చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుందర్ సింగ్, ఎంపిడిఒ కృష్ణ ప్రసాద్, ఎస్ఎ.రమణ, విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో రవి కార్తీక్‌కు బంగారు పతకం

ఈజిప్ట్ రాజధాని కైరోలో భారత పతాకం రెపరెపలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కైరోలో రవి కార్తీక్

ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన అంతర్జాతీయ పారా స్విమ్మింగ్ పోటీల్లో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన బుడిగిన రవి కార్తీక్ బంగారు పతకం సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెప లాడించాడు. మరో ఈవెంట్‌లో వెండి పతకం కూడా సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు చాటి చెప్పాడు. పట్టణానికి చెందిన బుడిగిన రవి కార్తీక్ ఈనెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన సిటీ-పారా స్విమ్మింగ్ వరల్డ్ సిరీస్ - ఈజిప్ట్‌లో రెండు విభాగాలలో వంద మీటర్ల బటర్‌ఫ్లై స్ట్రోక్, జూనియర్ విభాగంలో బంగారు పతకం, వంద మీటర్ల బ్రీస్ట్ స్ట్రోక్, జూనియర్ విభాగంలో వెండి పతకం సాధించాడు. రవి కార్తీక్ గతంలో జాతీయ పారా స్విమ్మింగ్ కాంపిటీషన్ - 2021 బెంగళూరులో పాల్గొని 3 బంగారు పతకాలు, ఉదయపూర్‌లో జరిగిన పోటీల్లో 3 బంగారు పతకాలు, 2022లో గౌహతిలో జరిగిన పోటీల్లో 3 బంగారు పతకాలు సాధించాడు. రవికార్తీక్ ఎస్ఎపి ఆధ్వర్యంలో ఎర్రకాలువ జలాశయంలో నిర్వహించిన జలక్రీడల్లో ప్రాథమిక కోచ్‌లు రాజేష్, కృష్ణమూర్తి వద్ద స్విమ్మింగ్ నేర్చుకున్నాడు. వారి సూచనలతో 2021 సంవత్సరంలో ఎస్ఎపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏలూరు స్విమ్మింగ్ పూల్‌లో బి.గణేష్ వద్ద నేర్చుకుంటూ కోచ్‌ల సలహా మేరకు ఇప్పుడు హైదరాబాద్ జియాన్ స్పోర్ట్స్‌లో జాన్ సిద్దిక్ వద్ద తర్ఫీదు పొందుతున్నాడు. రవి కార్తీక్‌ని అన్నివిధాలా ప్రోత్సహిస్తున్న తండ్రి, సీనియర్ న్యాయవాది బుడిగిన నాగేంద్ర కుమార్‌లను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. అలాగే జంగారెడ్డిగూడెంకు చెందిన రవి కార్తీక్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాహనాలపై ఫైన్లు విధించడం సరికాదు

ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్, ట్రాఫిక్ సిఐకు వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నగరంలో స్టాప్‌లైన్ వైలేషన్ పేరుతో ఆటోలపై వేలాది రూపాయల ఫైన్లు విధించారని, ప్రధాన సిగ్నల్ పాయింట్లైన పాత బస్టాండ్, ఫైర్ స్టేషన్ ప్రాంతాల్లో అమర్చిన సీసీ కెమెరాలు అత్యంత లోపభూయిష్టంగా ఉన్నాయని, సీసీ కెమెరాలను సరైన దిశలో అమర్చకుండా వాహనాలపై ఫైన్లు విధించడం సహేతుకమైన చర్య కాదని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపి అన్నారు. సోమవారం ఏలూరు కలెక్టర్ ఆఫీస్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపి ఆధ్వర్యంలో కలెక్టర్, ట్రాఫిక్ సిఐ కెవిఎస్ వి.ప్రసాద్‌కు వినతిని అందజేశారు. ఆటోలకు విధించిన స్టాప్ లైన్ వైలేషన్ ఫైన్లకు ఎటువంటి ఫోటో ప్రూఫ్ ఉండటం లేదని, ఫో టో ఉన్న ఫైన్లు సై తం సరై న దిశలో సీసీ కెమెరాలు లేకపోవడంతో జీబ్రా లైను తాకకుండానే ఫైన్‌లు విధించడంతో ఆటో డ్రైవర్లు ఎవరికి విన్నవించుకోవాలో తెలియక తీవ్ర మనస్తాపానికి గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపుగా అత్యధిక శాతం చలానాలు జీబ్రా లైన్‌కు దూరంగా ఉన్నా విధిస్తున్నారని ఆరోపించారు. ఈ చలానాలను కలెక్టర్ పరిశీలించి మొత్తం ఆటోలపై ఉన్న చలానాలను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అసలే కిరాయిలు లేక అవస్థలు పడుతున్న ఆటో డ్రైవర్లపై ఈ చలానాల భారం మోపడం దారుణమని సిఐటియు నాయకులు పి.కిషోర్ అన్నారు. తక్షణమే విచారణ జరిపి ఈ చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సిఐకు వినతిని అందిస్తున్న గోపి, కిషోర్



పట్టాలు అందజేస్తున్న ఎంఎల్‌ఎ

శాశ్వత భూహక్కు పత్రాల అందజేత

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

దశాబ్దాలుగా అనుభవదారులుగా వున్న పేద, బడుగు, బలహీన వర్గాల రైతులకు జగనన్న భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా శాశ్వత భూహక్కు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. సోమవారం ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 2003కు ముందు పంపిణీ చేసిన అసైన్డ్ పట్టాలకు 35/2023 చట్టం ప్రకారం డికెటి(ధరఖాస్తు) పట్టాలు పంపిణీ చేశారు. అసైన్‌మెంట్-2003కు సంబంధించి మండల పరిధిలోని 11 గ్రామాలకు, 992.86 ఎకరాలకు, అసైన్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ ల్యాండ్ క్రింద 6 గ్రామాలకు సంబంధించి 28.76 ఎకరాల భూములకు ఆయన డికెటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, ఎంపిడిఒ పి.శంకరరావు, జెడ్‌పిటిసి పి.వీరబాబు, ఎంపిపి జి.అనూష పాల్గొన్నారు.

రూ.61 కోట్లతో 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రం

నేడు వర్చువల్‌గా సిఎం జగన్‌చే శంకుస్థాపన

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సరిపల్లి వద్ద ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో సుమారు రూ.61 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి మంగళవారం ఉదయం 10.30 గంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. గణపవరం వరదరాజ పురం 33/11 కెవి విద్యుత్ కేంద్రం వద్ద సభా వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, స్థానిక ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

ఆదివాసీల భూములు వారికే చెందాలి : విమలక్క

ప్రజాశక్తి - టి.నర్సాపురం

ఆదివాసీలు పోరాడి సాధించుకున్న భూములు వారికే చెందాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య రెండు తెలుగు రాష్ట్రాల ఛైర్మన్ విమలక్క అన్నారు. మండలంలోని మర్రిగూడెంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన విమలక్క భూమి కోసం పోరాడుతూ అమరులైన సత్తిరాజు, సోమన్నలకు నివాళు లర్పించారు. ముందుగా రైతుకూలీ సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ నెలంతా అమరవీరుల మాసంగా జరుపుతున్నామన్నారు. అమరుల ఆశయాలైన భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం, సమానత్వం ప్రాతిపదికన వర్గ పోరాటం జరిగినప్పుడే సమ సమాజం ఆవిర్భవిస్తుందన్నారు. వారి ఆశయ సాధనకు అందరూ కృషి చెయ్యాలన్నారు. 30 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ రైతు కూలీసంఘం ఆధ్వర్యంలో పోరాడి సాధించిన 170 ఎకరాల భూమి పేదలకు చెందనీయకుండా రెవెన్యూ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు అడ్డుపడుతున్నారని, వాళ్లకు కొమ్ము కాస్తున్న దళారులు ఆదివాసీ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో వాళ్ల గుట్టును రట్టు చేసి, ఆదివాసీలను మభ్యపెడుతున్న వాళ్ల బండారం బయటపెట్టి అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆదివాసీలు స్వాధీనం చేసుకునేందుకు అందరినీ కలుపుకుని పెద్ద పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్, జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్షులు కొండా రాము, జిల్లా కమిటీ సభ్యులు బాబురావు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో భీమవరం రానున్న సిఎం

విద్యాదీవెన నిధులు విడుదల చేయనున్న జగన్

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి, విప్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డిసెంబర్ మొదటి వారంలో భీమవరం రానున్నారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు సంబంధించిన విద్యాదీవెన పథకం కింద సొమ్మును భీమవరంలో బహిరంగ సభ నుండి బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఖరారు కావడంతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి యు.రవిప్రకాష్, విప్ గ్రంధి శ్రీనివాస్ సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్ కోసం బివి.రాజు కళాశాలలోని గ్రౌండ్‌ను, అదే రోడ్డులో ఉన్న ఆంజనేయస్వామి గుడి వెనుక మరో స్థలాన్ని పరిశీలించారు. బహిరంగ సభకు బైపాస్ రోడ్డులోని ఒక స్థలాన్ని వారు పరిశీలించారు. రూట్‌మ్యాప్‌కు సంబంధించిన వివరాలను సిఎంఒకు పంపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో భీమవరం వచ్చారన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత అధికారికంగా జరిగే ఈ పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, డిఎస్‌పి బి.శ్రీనాథ్, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన'

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమం వేదికగా నిలబడుతుందని, స్పందనలో ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తున్నామని జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి తెలిపారు. ఏలూరు నగరంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతి సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ఈ సోమవారం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదుదారుల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్‌పి ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ వాహనదారులు తమ వేగాలకు కళ్లెం వేస్తేనే ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని ఆమె స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని కూడా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి భాస్కరరావు, డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న దివ్య పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్‌పి మేరీ ప్రశాంతి

ఎస్‌పికి అభినందనలు: ఏలూరు నగరంలోని ఒకటో పట్టణ ప్రాంతానికి చెందిన వ్యక్తి కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం దుకాణానికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి తన వద్ద డబ్బులు లేవని పేటియం ద్వారా డబ్బులు చెల్లిస్తానని మాయమాటలు చెప్పి ఒక క్యూఆర్ కోడ్ దుకాణ యజమానికి పంపించి ఆ దుకాణ యజమాని అకౌంట్ నుంచి దాదాపు రూ.70 వేలు అపహరించాడు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు త్వరితగతిన దుకాణ యజమాని నగదును తిరిగి ఇప్పించారు. దుకాణ యజమాని, అతని భార్య ఇరువురు ఎస్‌పిని సోమవారం కలిసి అభినందనలు తెలియజేశారు.

ఫిర్యాదులలో కొన్ని: ఆగిరిపల్లి ప్రాంతానికి చెందిన మహిళ తన కోరిక తీర్చాలని వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తి గురించి ఫిర్యాదు చేశారు. నెరవేగి మండలానికి చెందిన వృద్ధురాలు తన సంతానం తనను ఆస్తికోసం వేధిస్తున్నారని, చంపేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని ఎస్‌పికి ఫిర్యాదు చేశారు.

సమావేశంలో మాట్లాడుతన్న ఎస్‌పి

శాశ్వత భూహక్కు పత్రాల అందజేత

ఆగిరిపల్లి: దశాబ్దాలుగా అనుభవదారులుగా వున్న పేద, బడుగు, బలహీన వర్గాల రైతులకు జగనన్న భూహక్కు-భూరక్ష పథకంలో భాగంగా శాశ్వత భూహక్కు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని నూజివీడు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. సోమవారం ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 2003కు ముందు పంపిణీ చేసిన అసైన్డ్ పట్టాలకు 35/2023 చట్టం ప్రకారం డికెటి(ధరఖాస్తు) పట్టాలు పంపిణీ చేశారు. అసైన్‌మెంట్-2003కు సంబంధించి మండల పరిధిలోని 11 గ్రామాలకు, 992.86 ఎకరాలకు, అసైన్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ ల్యాండ్ క్రింద 6 గ్రామాలకు సంబంధించి 28.76 ఎకరాల భూములకు ఆయన డికెటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, ఎంపిడిఒ పి.శంకరరావు, జెడ్‌పిటిసి పి.వీరబాబు, ఎంపిపి జి.అనూష పాల్గొన్నారు.

తపన ఆధ్వర్యాన క్రీడాకారులకు కిట్లు అందజేత

పోలవరం: గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పలు గ్రామాల్లోని యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. మండలంలోని కృష్ణారావుపేట, ఎడ్లగూడెం, ఇటుకలకోట గ్రామాల్లో వాలీబాల్ కిట్లను, నూతన గూడెం, పైడిపాక గ్రామాల్లో క్రికెట్ కిట్లను స్థానిక యువకులకు అందజేశారు. తపనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 50 క్రికెట్ కిట్లు, 150 వాలీబాల్ కిట్లను వివిధ టీంలకు అందిస్తున్నామని, తపన ఫౌండేషన్ ద్వారా యువతకు అందిస్తున్న క్రికెట్, వాలీబాల్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆలపాటి భాస్కర్, ఆరేటి ఏసుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ ప్రతినిధులు, ఆయా గ్రామాల యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రేపు ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.శ్రీధర్ రాక

ఏలూరు: ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ - 2024లో భాగంగా జిల్లాకు ఎలక్టోరల్ రోల్ సంబంధించి పరిశీలకులుగా రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి సభ్యకార్యదర్శి బి.శ్రీధర్‌ను నియమించారని ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు ఈనెల 29వ తేది బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంలోని గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీ, ఎంఎల్ఎలు, అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడమైందని లావణ్యవేణి తెలిపారు.

రైతులందరూ మద్దతు ధర పొందాలి

ఆగిరిపల్లి: వరి పండించిన రైతులందరూ తేమశాతం, ఇ-క్రాప్, ఇకెవైసి వంటి ప్రమాణాలు పాటించి తాము పండించిన పంటను ఆర్‌బికెలను సంప్రదించి ధాన్యాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకొని మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయాధికారి పి.చెన్నారావు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బందికి సోమవారం వ్యవసాయశాఖ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జి.పవన్‌కుమార్, సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్ పి.అజయ్, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన ఆర్‌టిసి కార్మికుల నిరసన

నూజివీడు రూరల్: పట్టణంలోని ఎపిఎస్ఆర్‌టిసి డిపో గ్యారేజ్ వద్ద కార్మికులు చేపట్టిన ఆందోళన సోమవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నేత రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ యాజమాన్యం అసమర్థతతో డిపో పూర్తి నష్టాల బాట పట్టినట్లు తెలిపారు. లాలూచీపడి మోస్ట్ జూనియర్లకు మంచి డ్యూటీలు వేస్తున్నారన్నారు. అందరినీ వేధిస్తున్న ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్‌పై తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

వైద్య పరిధిలో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు టౌన్: వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏలూరు వారి విభాగాలలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల, ఏలూరు పరిధిలో ఆరు కేటగిరీలలో 17 పోస్టులు, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఏలూరు పరిధిలో పదిహేడు కేటగిరీలలో 81 పోస్టులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏలూరు పరిధిలో ఐదు కేటగిరీలలో 10 పోస్టులు ఉన్నాయన్నారు. అర్హతలగల అభ్యర్థులు https://westgodavari.ap.gov.in, https://eluru.ap.gov.in వెబ్‌సైట్స్‌లో పొందుపరిచిన నోటిఫికేషన్‌లో పేర్కొనబడిన ఉద్యోగ నియమావళిని, నిబంధనలు పూర్తిగా చదివిన పిదప దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

సిఆర్‌ఆర్‌లో డ్రగ్స్‌పై అతిథి ఉపన్యాసం

ఏలూరు అర్బన్: ఎంతోమంది సైంటిస్టుల నిరంతర కృషి వల్ల నాలుగు దశలలో క్లినికల్ ట్రయల్స్‌లో ప్రయోగాలు విజయవంతమై, ఆ డ్రగ్‌కు ఆయాదేశాల అనుమతులు లభించిన తరువాతే మార్కెట్‌లోకి విడుదల చేస్తారని హైదరాబాద్ జిసాయ్ ఫార్మా ప్రయివేట్ లిమిటెడ్ సిఇఒ డాక్టర్ బత్రాజు శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సర్ సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాలలో సోమవారం అతిథి ఉపన్యాసంను పిజి కళాశాల సెమినార్ హాలులో కెమిస్ట్రి డిపార్ట్మెంట్, సిఐఐఇ, ఐక్యుఎసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్యవక్తగా విచ్చేసిన శ్రీనివాసరావు 'డ్రగ్ డిస్కవరీ, డవలప్మెంట్, ఎంట్రప్రెన్యూర్ స్కిల్స్ ఇన్ ఫార్మా ఇండస్ట్రీ' అనే అంశంపై మాట్లాడుతూ ఒక డ్రగ్ డిస్కవరీ చేయుటకు దాదాపు 10 నుంచి 15 సంవత్సరాలు పడుతుందని, భారతదేశంతో సహా వివిధ దేశాలు ఎక్కువగా జనరిక్ మందులు తక్కువ ఖర్చుతో, క్వాలిటీతో తయారుచేయడంలో విజయవంతం అవుతున్నారని తెలిపారు. ఫార్మా ఇండస్ట్రీలో ఉండు వివిధ విభాగాలను, వాటి ప్రాముఖ్యతను ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఫార్మా రంగంలో ఎదగాలి అంటే కేవలం ఆర్థికపరమైన వనరులు కాకుండా ప్రారంభించే బిజినెస్‌లో లోతైన అనుభవం, నూతన ఆలోచనా విధానం, దృఢ సంకల్పం ఉండాలని ఆయన చెప్పారు. ఈ ఉపన్యాసంలో కానాల శ్రీనివాసరావు, డాక్టర్ కెఎస్.విష్ణుమోహన్, డాక్టర్ కెఎ.రామరాజు పాల్గొన్నారు. అతిథి ఉపన్యాసానికి హాజరైన విద్యార్థులు ఎన్నో నూతన అంశాలను తెలుసుకున్నామని, అవి భవిష్యత్‌లో ఉద్యోగాన్వేషణలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు.

నేడు వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ఏలూరుటౌన్: ఈనెల 28న వివిధ మండలాల్లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం వివిధ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తెలియజెప్పడంతో పాటు, ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి అభిప్రాయం సేకరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటారన్నారు.

పట్టిసీమ రేవు వద్ద మజ్జిగ పంపిణీ

పోలవరం: కార్తీకమాసం కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టిసీమ గోదావరి మధ్య కొలువైయున్న శ్రీభద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు పట్టిసీమ సొసైటీ ప్రెసిడెంట్ పాదం రాజబాబు మజ్జిగ పంపిణీ చేశారు. పట్టిసీమ శివ క్షేత్రానికి కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం భక్తులు పోటెత్తారు. ఉదయం పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు పలురకాలుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోదావరి నది తీరాన పాదం రాజబాబు, లోవిశెట్టి వీరబాబులు పంపిణీ చేసిన మజ్జిగను సుమారు 2 వేల మంది భక్తులు సేవించినట్లు నిర్వాహకులు తెలిపారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో లోవిశెట్టి వీరబాబు, గల్లా లక్ష్మణ్, ఆకుల శ్రీనివాసరావు, పంతాల వెంకటేశ్వరరావు, యువత తదితరులు పాల్గొన్నారు.

కోళ్లవ్యర్థాలు తరలిస్తున్న వాహనాల స్వాధీనం

ప్రజాశక్తి - చింతలపూడి

అక్రమంగా తరలిస్తున్న కోళ్లవ్యర్థాలను పట్టుకున్నట్లు చింతలపూడి ఎస్ఐ కె.ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో తెలంగాణా నుంచి చింతలపూడి వయా లంకెరియా వెళ్తుండగా అల్లిపల్లి, చింతలపూడి చెక్‌పోస్ట్ వద్ద రెండు లారీలు, రెండు వ్యాన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా లక్ష రూపాయాల ఉంటుందని వెల్లడించారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ టి.రాధాకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని కామయ్యపాలెం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా తెల్లం చిన్న రాముడు అనే వ్యక్తి తన వద్ద ఉన్న 5 లీటర్ల నాటు సారా ప్యాకెట్లని పట్టుకొని నడుచుకుంటూ వస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నాటు సారాను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ఏలూరు స్పోర్ట్స్: ట్రాక్టర్ ట్రైలర్‌లో ఇటుక లోడు తీసి లారీలో వేసే సమయంలో ఇటుకలు ట్రాక్టర్‌పై పడడంతో ఊపిరి ఆడక డ్రైవర్ మృతి చెందారు. ఉంగుటూరు మండలం ఎర్రమిల్లిపాడుకు చెందిన రాగి శ్రీను(35)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవిస్తున్నారు. తన గ్రామం నుంచి ఏలూరు సమీపంలోని వట్లూరు భోగాపురం రోడ్డులో ఉన్న ఒక రైస్ మిల్లు వద్ద ట్రాక్టర్ ట్రైలర్‌తో శ్రీను ఇటుక లోడు తీసి లారీలో వేస్తుండగా ఇటుకలు అకస్మాత్తుగా ఆ ట్రాక్టర్‌పై పడిపోయాయి. దీంతో తోటి కార్మికులు అతనిని ఇటుకలు నుంచి బయటకు తీశారు. అప్పటికే అతను కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా ఏలూరు ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి అత్యవసర విభాగపు వైద్యులు పరీక్షించి మృతి చెందారని నిర్ధారించారు. కేసు నమోదు చేసి టౌన్ పోస్టు పోలీసులు సమాచారం ఇచ్చారు.

ప్రహరీ కూలి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఇంటి ప్రహరీ గోడ కూలి వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని కనకపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిన్నం రామారావు(50) సాయంత్రం సమయంలో తన ఇంటి వద్ద పని చేసుకుంటూ ఉండగా ఒక్కసారిగా ఇంటి ఆవరణలోని ప్రహరీ గోడ కూలి అతని మీద పడటంతో గాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి రౌతు గూడెంలో ప్రథమ చికిత్స అందించి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలకే పరిమితమవ్వాలి

ప్రజాశక్తి - కలిదిండి

సదస్సులో మాట్లాడుతున్న వెంకటరాజు

గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలకే పరిమితం కావాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటరాజు అన్నారు. స్థానిక కార్యాలయ ప్రాంగణంలో ఏరియా వార్షిక మహాసభ ఏరియా ఇన్‌ఛార్జి అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. వృత్తి నిర్వహణలో క్రమశిక్షణతో వైద్య సేవలు అందిస్తూ గ్రామీణ వైద్యులు జీవనోపాధి కొనసాగించాలన్నారు. పరిధికి మించిన వైద్యం జోలికి పోవద్దని హెచ్చరించారు. డాక్టర్ జెఎస్.కుమార్ వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కలిదిండి ఏరియా నూతన కార్యవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎఎస్ఎస్ఆర్.ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్‌విఎల్ఎన్.మూర్తి, కె.సత్యన్నారాయణ, కోశాధికారిగా ఎం.ఉమామహేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిహెచ్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వై.వెంకటేశ్వరరావు, కె.వేణు, ఐ.చిట్టి రామయ్య, సంయుక్త కార్యదర్శులుగా డి.పీటర్ పాల్, కె.నాగరాజు, ఎన్.దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారిచే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకట రాజు, ఎన్.రాంబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.సుబ్రమణ్యం, కె.చైతన్య, సి.ప్రతాప్, సుమారు వంద మందికి పైగా గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

పోలవరం: మండలంలోని గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976-1977 విద్యా సంవత్సరంలో 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం రూ.లక్షా 16 వేల 116 విరాళంగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము ఎన్నో రంగాలలో స్థిరపడ్డామని, చదువు విలువ తెలిసిన వాళ్లమని, తాము చదువుకున్న బడి రుణం తీర్చుకోవాలనే సంకల్పం చేసుకొని అందరం డబ్బులు సేకరించామని తెలిపారు. పూర్వ విద్యార్థులు డోకలనాగేశ్వరరావు, కూనల ఆదినారాయణ, మానూరి మాలతి, షేక్ మీరావాలి, మిరియాల వెంకటేశ్వరరావు, మిగిలిన వారందరి సహకారంతో పిల్లల కోసం లక్షా పదహారు వేల నూటపదహారు రూపాయల విరాళం ప్రకటించారు. దీనిని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీని పిల్లలకు ప్రోత్సాహంగా అందజేయాలని కోరారు. ఈ చెక్కును హెచ్ఎం కెవి.రాఘవన్‌కు అందించారు. ఈ విరాళాన్ని అందజేయడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

అండర్-17 బాస్కెట్ బాల్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

నూజివీడు రూరల్: పట్టణానికి చెందిన క్రీడాకారులు బాస్కెట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి విజయం సాధించినట్లు కోచ్, సీనియర్ పిడి డాక్టర్ వాకా నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో అండర్-17 విభాగంలో 67వ అంతర్ జిల్లా పోటీల్లో నూజివీడు బాలుర జట్టు ప్రథమ స్థానం, బాలికల జట్టు ద్వితీయ స్థానంలో గెలుపొందారన్నారు. పట్టణ ప్రముఖులు క్రీడాకారులను అభినందించారు.

రెండో పట్టణ సిఐగా ప్రభాకర్ రావు

ఏలూరు స్పోర్ట్స్: నగరంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని రెండో పట్టణ సిఐ ఎం.ప్రభాకర్ రావు తెలిపారు. నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు సాధారణ బదిలీలో భాగంగా ఎం.ప్రభాకర్ రావును సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా సోమవారం రెండో పట్టణ సిఐగా ప్రభాకర్ రావు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం చంద్రశేఖర రావును విఆర్‌పి తరలించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ప్రాంతానికి చెందిన ప్రభాకర్ రావు 2009 ఎస్ఐ బ్యాచ్‌కు చెందినవారు. 2018 సంవత్సరంలో ఆయన సిఐగా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం ఆయన విజయవాడ రాస్కోర్టులో పనిచేస్తు ఉండగా సాధారణ బదిలీలో భాగంగా నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు.

కమలేష్ మృతిపై సమగ్ర విచారణ చేయాలి

ఏలూరు అర్బన్: పెదవేగిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 20వ తేదీ రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందిన పదవ తరగతి విద్యార్థి దాసి కమలేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మృతుని కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు పలు దళిత సంఘాల నాయకులు ఏలూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుని తండ్రి వెంకటేశ్వర రావు, సామాజిక కార్యకర్త జి.కుమార్ రాజా, దళిత నాయకులు అలగా రవికుమార్‌లు మాట్లాడుతూ సోమవారం రాత్రి 12 గంటల 30 నిమిషాలకు స్కూల్ సిబ్బంది తమకు సమాచారం ఇచ్చారని, వెంటనే తాము ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి రాగా అప్పటికే కమలేష్ మృతదేహాన్ని మార్చురీకి తరలించి మృతదేహాన్ని చూసేందుకు కూడా తమకు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. అనంతరం తాము పాఠశాలకు వెళ్లి విచారించగా తమ కుమారుడు ఉరివేసుకుని మరణించాడని, పాఠశాలకు గైర్హాజరు అని పొంతనలేని సమాధానాలు చెప్పారని తెలిపారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆర్ఎంఒగా ప్రసాద్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

ఏలూరు స్పోర్ట్స్: ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఒ)గా డాక్టర్ బిఆర్.ప్రసాద్‌రెడ్డి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఆయన మానసిక వైద్య చికిత్స విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులను నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఒగా విధులను కొనసాగించిన చిన్న పిల్ల వైద్య నిపుణులు డాక్టర్ పిఎఆర్ఎస్ శ్రీనివాసరావు ఆసుపత్రిలోని ఎంసిహెచ్ విభాగంలో చిన్న పిల్లల వైద్య విభాగంలో వైద్యుల కొరత ఉండడంతో ఆ బాధ్యతలను చేపట్టారు.

విద్యార్థి మేలుకో : భవిష్యత్తు కాపాడుకో

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

విద్యార్థులకు మేనమామలా అండగా ఉంటానని హామీలు ఇచ్చిన జగన్‌మోహన్ రెడ్డి కంసమామగా మారి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్ విమర్శించారు. సోమవారం విద్యార్థి మేలుకో - భవిష్యత్తు కాపాడుకో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం టిఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ అస్తవ్యస్తమైన విద్యావ్యవస్థ, ప్రయివేటు, ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో దాదాపు 23 వేల మంది నిరుద్యోగులు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అలాగే 120 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వాపోయారు. ఏటా రూ.15వేలు ఇస్తానని హామీ ఇచ్చి, నేడు రూ.82 లక్షల మంది విద్యార్థులు ఉంటే దాదాపు రూ.40 లక్షల మంది విద్యార్థులకు ఎగ్గొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం, రేచర్ల, కొమ్ముగూడెం గ్రామ కాపురస్తులైన వేగుంట గోపి గారి భార్య వేగుంట శిరీష నాకిచ్చిన సంజాయిషీపై తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు ది. 20-11-2023వ తేదీన ఉదయం 10.00 గం॥లకు తన చ॥గ॥ 341.33 లు స్థలములో ఉన్న ఆర్‌సిసి డాబా ఇంటికి సంబంధించిన దస్తావేజు 9243/2023 యొక్క లింక్ ఒరిజినల్ డాక్యుమెంట్ 980/1995 ను ఒక బ్యాగులో పెట్టుకొని కొమ్ముగూడెం నుండి వారి పని నిమిత్తం బైక్ మీద ఏలూరు రాగా, ఏలూరు వన్ టౌన్ పరిధిలోని చందన బ్రదర్స్ దగ్గరకు వచ్చేసరికి బైక్ సైడ్ హుక్‌కి తగిలించిన బ్యాగ్ కనపడలేదు. వచ్చిన దారి మార్గమున వెతికినను తన బ్యాగ్ కనిపించలేదు.

కావున నా క్లయింటుకి సంబంధించినటువంటి దస్తావేజు 9243/2023 యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 980/1995 పై ఎవరైనను ఏవిధమైనటువంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవు మరియు నా క్లయింటును బైండోవరు చేయజాలవు. సదరు బ్యాగు ఎవరికైనను దొరికిన యెడల మాకు తెలియపరిచిన మీకు తగిన బహుమతి ఇవ్వబడును. ఈక్రింది అడ్రసుకు సంప్రదించగలరు.

అడ్రస్: **తిగిరిపల్లి సుబ్బారావు,** అడ్వకేట్
డోర్ నెం. 25-13-10, Opp. జిల్లాపరిషత్
ఎన్.ఆర్.పేట, ఏలూరు
సెల్: 9440020815

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 754/2022

Between:
Borra Pushpavathi and others ...*Plaintiffs*
AND
4. Nanduri Satyanarayana, S/o. Kondayya, S.Illendlaparru, Penumantra Mandal, Relangi Post, W.G.Dist., ...*Defendant*

వాది తరఫున వేయించిన ప్రకటన

యిందుమూలంగా ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరులో కోర్టు ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున ఈ పేపరు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షములో దావా విచారించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తణుకు **గుడిమెట్ల వీర్రెడ్డి**
27-11-2023 వాది తరపు అడ్వకేటు

ప్రకటన
In the Court of the Hon'ble 3rd Addl. District Judge, Bhimavaram
A.S. No. 8/2023

Appellant:
Kavuru Venkata Ramanjaneya Swamy
Respondents:
Mallula Ramachandra Rao & Others

20వ రెస్పాండెంట్ అడ్రసు:
Kothala Surya Kumari, W/o. Srinivas, D/o. Chintala Srinivasa Rao (late), R/o. Rampalli Cheruvu, Srungavruksham Village, Palakoderu Mandal, W.G.Dt., A.P.

ఈ పై నెంబరు Appeal లో ఆర్-20 రెస్పాండెంటు నోటీసులు అందుకొనకుండా కాలయాపన చేయుచూ వచ్చుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు **ది. 29-12-2023వ తేదీన వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన గం॥ 10.30 ని॥లకు** కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల కోర్టు వారు పై నెంబరు Appeal ను మీ పరోక్షమున తీర్మానించబడును.

YERRA VENKATA NARASIMHA RAO
DATTALA WILLINGSTON
Advocates, Bhimavaram

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 345/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Kondeti Ramalakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి రామలక్ష్మి, W/o. సత్యం, హిందువు, స్త్రీ, 54 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. తొంట శ్రీనివాసరావు, S/o. రామారావు, హిందువు, పురుషుడు, 48 సం॥లు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 105/2017

Between:
BANK OF INDIA
Madhura Nagar Branch
Kakinada. ...Plaintiff
and
K.S.V.V. DEENA DAYAL & OTHERS ...Defendants
3rd Defendant :
Kuchi Sai Teja,
S/o. K.S.V.V. Deena Dayal,
D.No. 1-80/1, Brahmin Street,
Recharla, Pentapadu,
West Godavari District.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 07-12-2023 సం॥** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

పి. రామచంద్రరాజు, అడ్వకేట్
డో.నెం. 65-1-5/1, నరసన్న నగర్,
కాకినాడ. సెల్: 98497 22838

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
ఇ.ఎ. నెం. 1/2023
ఇ.పి. నెం. 56/2018
ఒ.యస్. నెం. 275/2013

బిట్వీన్:
గాదె కాశీవిశ్వనాధం **-పిటీషనర్/ డిక్రీ హోల్డర్**
మరియు
కందికొండ వెంకట నాగ శేష రవికుమార్ (died)
మరియు వగయిరాలు **-రెస్పాండెంట్లు**

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల పిటీషన్‌లో ప్రపోజ్డ్ జెడిఆర్స్ అయిన 2 కందికొండ వెంకట నాగలక్ష్మి, W/o. వెంకట నాగ శేష రవికుమార్, శివాలయం దగ్గర, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా మరియు 3. కందికొండ సాయిరామ్, S/o. వెంకట నాగ శేష రవికుమార్, శివాలయం దగ్గర, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా అనువారలకు పై కోర్టులో **ది. 5-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు పిటీషన్ తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలముగా తెలియచేయుచున్నాను.

ఆవుల జగన్మోహనరావు
ఏలూరు **పుప్పాల రామకృష్ణ**
ది.27-11-2023 అడ్వకేట్స్, ఏలూరు

In the Court of the I Additioinal Junior Civil Judge, Tanuku
O.S. No. 274/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
VS
Thonta Chandrakala and another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట చంద్రకళ, W/o. సూర్యనారాయణ, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం. 5-82/1, అదవిపాలెం, యలమంచిలి మండలం.
2. వేముల సూర్య వంశీధర్, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 42 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 28-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లుకాని యెడల మీ పై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. 42/2022 in **O.S. 228/2008**

Between:
DHR/ వాదులు: బండి శ్రీరాములు (died)
బండి మీరాబాయి వగైరాలు
AND
JDR/ ప్రతివాది: సర్వశుద్ధి రమ, W/o. వెంకట రమణమూర్తి, C/o. కఠారి మూర్తిరాజు, 44 సం॥లు, హిందు, స్త్రీ, గృహిణి, డో.నెం. 2-4-9, 18వ వార్డు, డోలావారి వీధి, తణుకు, తణుకు JCJ.

పై నెంబరు దావా డిక్రీని అమలు పరిపించవలసినదిగా DHRs దాఖలు చేసుకున్న వారంటు గ్రంధము నందు JDR అయిన మీకు U/Or 21 Rule 22 CPC ప్రకారము ఎన్నిసార్లు నోటీసులు పంపంచిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు నిమిత్తము **ది. 5-12-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకో వలెను. లేనిఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//By Order//
SAMSON MERIPO
Advocate for DHRs, Tanuku
Cell: 9949990988

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 654/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Arepalli Venkataratnam and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. ఆరేపల్లి వెంకటరత్నం, S/o. ఆదినారాయణ, హిందువు, పురుషుడు, 56 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. తొంట జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, హిందువు, స్త్రీ, 43 సం॥లు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
I.P. No. 13/2011

Between:
పిటీషనరు: పరిమి గోపీనాధం (died)
చిట్టూరి పాప
AND
రెస్పాండెంట్లు:
1) గుణ్ణం భాగ్యలక్ష్మి (died)
2) మేడపాటి ధనారెడ్డి
Proposed Respondents of Deceased 1st Respondent
3) పువ్వాడ సత్యన్నారాయణ, S/o. నారాయణమూర్తి, 60 సం॥లు, హిందు, పురుషుడు, వ్యాపారము, ముత్యాలవారి వీధి, పెద్ద వినాయకుని గుడి దగ్గర, వేల్పూరు, తణుకు JCJ.
4) పువ్వాడ మురళీకృష్ణ, S/o. సత్యన్నారాయణ, 35 సం॥లు, హిందు, పురుషుడు, ఉద్యోగము, సత్యన్నారాయణ గుడి వీధి, వేల్పూరు, తణుకు JCJ.

పై నెంబరు గ్రంధములో 1వ రెస్పాండెంటు చనిపోయినందున ఆమెకు వారసులు అయిన 3, 4 వారలను I.P. నందు 3, 4 రెస్పాండెంట్లుగా జేర్పించవలసినదిగా దాఖలు చేసిన I.A 7/2023 పిటీషను నందు Abatement ను Setaside చేయించమని దాఖలు చేసిన I.A 6/23 నందు I.P ని Reopen చేయించమని దాఖలు చేసిన I.A. 5/23 నందు మరియు L.R పిటీషను దాఖలు చేయిటలో జరిగిన 166 రోజులు Delay ను condone చేయించమని దాఖలు చేసిన I.A. 4/2023 నందు 3, 4 Proposed Respondents అయిన మీకు Substitute of Service ద్వారా నోటీసు అమలు నిమిత్తము **ది. 11-12-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
రాయసం రామభద్రుడు
పిటీషనర్ల తరుపు అడ్వకేట్, తణుకు

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
I.P. No. 14/2011

Between:
పిటీషనరు: చిట్టూరి సుబ్బారావు
AND
రెస్పాండెంట్లు:
1) గుణ్ణం భాగ్యలక్ష్మి (died)
2) మేడపాటి ధనారెడ్డి
Proposed Respondents of Deceased 1st Respondent
3) పువ్వాడ సత్యన్నారాయణ, S/o. నారాయణమూర్తి, 60 సం॥లు, హిందు, పురుషుడు, వ్యాపారము, ముత్యాలవారి వీధి, పెద్ద వినాయకుని గుడి దగ్గర, వేల్పూరు, తణుకు JCJ.
4) పువ్వాడ మురళీకృష్ణ, S/o. సత్యన్నారాయణ, 35 సం॥లు, హిందు, పురుషుడు, ఉద్యోగము, సత్యన్నారాయణ గుడి వీధి, వేల్పూరు, తణుకు JCJ.

పై నెంబరు గ్రంధములో 1వ రెస్పాండెంటు చనిపోయినందున ఆమెకు వారసులు అయిన 3, 4 వారలను I.P. నందు 3, 4 రెస్పాండెంట్లుగా జేర్పించవలసినదిగా దాఖలు చేసిన I.A. 11/2023 నందు Abatement ను Setaside చేయించమని దాఖలు చేసిన I.A 10/2023 నందు పిటీషనును Reopen చేయించవలసినదిగా దాఖలు చేసిన I.A. 9/23 నందు మరియు L.R పిటీషను దాఖలు చేయించుకొనుటలో జరిగిన 166 రోజులు Delay ను condone చేయించమని దాఖలు చేసిన I.A. 8/2023 నందు 3, 4 Proposed Respondents అయిన మీకు Substitute of Service ద్వారా నోటీసు అమలు నిమిత్తము **ది. 11-12-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడలమీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
రాయసం రామభద్రుడు
పిటీషనరు తరుపు అడ్వకేట్, తణుకు

In the Court of the Senior Civil Judge, Tadepalligudem
E.P. No. 24/2022
O.S. No. 65/2007

Canara Bank (A Govt. of India undertaking) Bhimavaram, rep. by its Manager ...*D.Hr/ Plaintiff*

1) M/s. Lakshmi Packages, rep. by its Prop: L.T.Srinivasa Chakravarthy, D.no. 9-1A, Nallajerla, Nallajerla Mandal, W.G.Dist.,
2) T.Srinivas Chakravarthi, S/o. Kasi Visweswara Rao, aged 42, resident of Door No. 9-1A, Nallajerla, Nallajerla Mandal, W.G.Dist.,
3) Maddipati Satish Babu, S/o. Ratnaji Rao, aged 42, Gopalapuram, Gopalapuram Mandal, W.G.Dist.,
4) Maddipati Leela Kumari, W/o. Satish Babu, aged 39, resident of Gopalapuram, Gopalapuram Mandal, W.G.Dist., ...*J.Drs/ Defendants*

డి.హెచ్.ఆర్/వాది తరపున దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు దావాలో 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులకు డి.హెచ్.ఆర్/ వాది కోర్టు ద్వారా ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు ప్రాసెస్ బెటాలు కట్టిననూ 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు **దివి. 30-11-2023 సంవత్సరం తేదీ ఉదయం 10 గంటల** నుండి పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలందులకు మరియు 1, 2 జెడిఆర్స్/ ప్రతివాదులు తమ ఆక్షేపణలు తెల్పుకొనవలసినదిగాను యీ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. అట్లు 1, 2 జెడిఆర్స్/ ప్రతివాదులు హాజరు కాని యెడల వార్ల పరోక్షమందు యీ ఇపి తీర్మానం కాబడగలదని యిందుమూలముగా తెలియపరచడమైనది.

పి.నరశింహం, అడ్వకేట్, భీమవరం
శ్రీ కాళ్ళకూరి కుసుమ హరనాథ్
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
తేదీ:22-11-2023 సెల్:9849121863

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ELURU
E.P.NO. 48/220
O.S.NO. 18/2014

Between:
Sri. Mulpuru Sri Krishna Vasudeva Vara Prasada Rao ...***DECREE-HOLDER***
VS
Vegunta Srinivasa Rao & 2 others ...***JUDGEMENT-DEBTORS***

NOTICE

JDR.No.1: Vegunta Srinivasa Rao, son of Late Purnachandra Rao, Employee, D.No.1-26, Appannaveedu Village. Hanuman Junction. Pedapadu Mandal.
J.D.R. No.2: Vegunta Niranjan Rao, son of Late Purnachandra Rao, Private Employee, D.No.1-26, Appannaveedu Village. Hanuman Junction. Pedapdu Mandal.
JDR No.3: Vegunta Rama Krishna Rao, son of Late Purnachandra Rao, Private Employee, D.No.1-26, Appannaveedu Village. Hanuman Junction. Pedapdu Mandal.

WHEREAS the DHR filed Execution application against the JDRS 1 to 3 for recovery of the decree in O.S.Nbo.18/2014 for sale of EP schedule property. The Honnourable court order notice to the JDRs under order Notice 21 Rule 54 C.P.C. Whereas the notice addressed to the JDRS in the above E.P. could not be served as last known address and the summons could not be served: Whereas the Honourable court ordered notice of the JDRs 1 to 3 in the above named JDRs by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person or through Advocate before this Honurable court Eluru **on 06-12-2023 at 10-30 AM** and state your objections if any. Lest petition will be decided exparte.

DEVULAPALLI SREE RAM
Eluru **D.KRISHNA SASTRY**
Dt. 20-11-2023 Advocates for DHR